వనస్థలిపురంలో మలబార్ షోరూం ప్రారంభం

సిటీబ్యూరో, మార్చి 24(నమస్తే తెలంగాణ): ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 13వ షోరూంను వనస్థలిపురంలో ప్రారంభించింది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ, అహ్మద్ వర్చువల్‌గా ప్రారంభించగా, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేశారు. వనస్థలిపురం ప్రజలకు అత్యద్భుతమైన ఆభరణాలు, మోడళ్లను అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రపంచస్థాయి షాపింగ్ అనుభూతిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. అత్యుత్తమ డిజైన్, హస్తకళా ప్రావీణ్యంతో సరికొత్త ఆభరణాలు కస్టమర్లకు అందుబాటులో ఉంటాయన్నారు.

గంజాయి మైకంలో స్నేహితుడి హత్య

బాలానగర్ , మార్చి 24 : గంజాయి మైకంలో స్నేహితుడిని కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి సుమిత్రానగర్ నివాసి పులి ప్రణీత్ తేజ అలియాస్ పాండు (20) క్యాటరింగ్ పనులు చేస్తున్నాడు. అదే ప్రాంతంలో ఉండే సయ్యద్ సమీర్ (20) అతడి స్నేహితుడు. ఇద్దరు గంజాయి మత్తుకు అలవాటు పడ్డారు. ఇద్దరు కలిసి ఉదయం ఇంటి నుంచి వెళ్లారు. స్థానికంగా ఉన్న ఏపీ హెచ్‌బీకాలనీలో పార్కింగ్ చేసి ఉన్న ఓ బస్సులోకి వెళ్లి గంజాయి తాగారు. గంజాయి మైకంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మత్తులో ఉన్న సమీర్ కోపంతో ప్రణీత్ కడుపులో విచక్షణా రహితంగా చాకుతో పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. హత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

జర్భద్రం..!

మార్ఫింగ్ ఫొటోలతో వేధిస్తున్నారా..?

రుణం తీసుకున్న సమయంలోనే మన ఫోన్‌లోని కాంటాక్టు నంబర్లు సైబర్‌నేరగాళ్ల చేతికి ఇచ్చేస్తున్నాం. సైబర్‌నేరగాళ్లు చేసే బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకపోతే, అశ్లీల ఫొటోల అస్త్రం వాడుతారు. ఇంటర్‌నెట్ నుంచి నగ్న ఫొటోలు సేకరించి, ఆ ఫొటోలో వ్యక్తి తలను తొలగించి బాధితుల ఫొటో తలను అతికిస్తారు. దీంతో ఈ మార్ఫింగ్ ఫొటోలను చూడగానే బాధితులు షాక్‌కు గురవుతారు. ఇక్కడే బాధితులు ధైర్యంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఆ ఫొటోలు మార్ఫింగ్‌వనే విషయాన్ని గుర్తించాలంటున్నారు. అలాంటి ఫోన్‌కాల్స్, ఫొటోలను ఎవరైనా పంపిస్తే మీ దగ్గరి వాళ్లకు విషయం చెప్పాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇదంతా సైబర్‌నేరగాళ్ల పని అని.. మీ కాంటాక్టులో ఉన్న వాళ్లకు చెప్పాలంటూ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

లోన్‌యాప్‌ల నుంచి బెదిరింపులు, బ్లాక్ మెయిల్ ▸ అందిన కాడికి దోచేసే ప్రయత్నం ▸ సైబర్‌నేరగాళ్ల ఫోన్ కాల్స్‌కు భయపడొద్దు.. ▸ పోలీసులను సంప్రదించండి

కాంటాక్ట్స్ జాగ్రత్త..!

సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): నగరానికి చెందిన 29 ఏండ్ల యువకుడు తన అవసరం నిమిత్తం లోన్ యాప్ ద్వారా కొంత రుణం తీసుకొని.. తిరిగి రుణం చెల్లించాడు. అయితే, రుణ యాప్ రికవరీ ఏజెంట్లు ఫోన్‌చేసి.. నీవు ఇంకా రూ. 95,500 చెల్లించాల్సి ఉంది.. అంటూ ఒత్తిడి తెచ్చారు. నేను ఇది వరకే రుణం చెల్లించానంటూ.. ఎంత చెప్పినా వినకుండా నీవు డబ్బు చెల్లించకపోతే నీ ఫొటోలు మీ వాళ్లందరికి పంపించి.. ఇజ్జత్ తీస్తామంటూ బెదిరించారు. నీ ఇష్టం వచ్చింది చేసుకో.. అంటూ బాధితుడు గట్టిగానే బదులిచ్చాడు. ఆ తర్వాత సైబర్‌నేరగాళ్లు బాధితుడి మార్ఫింగ్ ఫొటోలను అతడి సెల్‌ఫోన్‌లో ఉన్న కాంటాక్టు నంబర్లకు పంపించారు. అందులో కుటుంబ సభ్యులు, చుట్టాలు ఉన్న మహిళల ఫోన్ నంబర్లకు ప్రత్యేకంగా ఆ ఫొటోలను పంపించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుడు షాకుకు గురయ్యాడు. అన్నట్లే తన ఇజ్జత్ మొత్తం పోయిందంటూ కుమిలిపోతూ మనస్తాపానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పి.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది.. ఇది ఒక్కరి సమస్య కాదు.. ప్రతి రోజు సైబర్‌క్రైమ్ ఠాణాలకు ఇలాంటి బాధితులు ఎందరో వస్తున్నారు.

కొందరు అవసరాల కోసం రుణం తీసుకుంటుండగా, మరికొందరు యాప్‌లలో రుణం తీసుకొని ఆ తరువాత కడితే కడుదాం.. లేదంటే లేదు.. అన్న ధోరణితో ఉంటారు. అవసరాల నిమిత్తం తీసుకొని, అప్పు విషయం ఎవరికీ తెలియకుండా ఉండేలా వడ్డీలకు వడ్డీలు చెల్లిస్తూ తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు ప్రయత్నిస్తుంటారు. రుణం ఇచ్చే సమయంలోనే మన ఫోన్ కాంటాక్టులన్ని లోన్‌యాప్ నిర్వాహకుల చేతిలోకి వెళ్లిపోతాయి. బాధితుల ఫోన్‌లోని కాంటాక్ట్స్ ఇవ్వకుంటే రుణం ఇచ్చేందుకు యాప్‌లు ఒప్పుకోవు. దీంతో తప్పని సరిగా లోన్‌యాప్ నిర్వాహకులు చెప్పినట్లే నడుచుకోవాల్సి వస్తుంది. అవసరాల కోసం రుణం తీసుకున్న ఇలాంటి వారినే సైబర్‌నేరగాళ్లు ఎక్కువగా టార్గెట్ చేస్తుంటారు. తీసుకున్న రుణానికి రెండు మూడింతలు తిరిగి తీసుకుంటున్నారు. అయినా కూడా వేధింపులు మానకుండా అందిన కాడికి దోచేద్దామనే ఆలోచనతో లోన్ యాప్ రికవరీ ఏజెంట్లు ఉంటారు. ఇందులో కొందరు నేరుగా లోన్ యాప్‌ల ద్వారా చేస్తుండగా, మరికొందరు లోన్ యాప్‌ల నుంచి రికవరీ ఏజెంట్లు పనిచేస్తున్నారు. బాధితులు వారి చేతికి దొరికారంటే ఎంతవరకైనా వెళ్దామని ఈ లోన్ యాప్‌లకు సంబంధించిన రికవరీ ఏజెంట్లు వ్యవహరిస్తుంటారు. ఏజెంట్లు ఎంత వసూలు చేస్తే వారికి అంత కమీషన్ పెరుగుతూ వస్తుంది. దీంతో వెనుకా ముందు ఆలోచించకుండా బాధితుల వద్ద నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తుంటారు. అవసరమైతే బ్లాక్ మెయిలింగ్‌కు కూడా ఏజెంట్లు దిగుతుంటారు.

బేగంబజార్‌లో వాహనాల తనిఖీ

రూ.25 లక్షల నగదు పట్టివేత

సుల్తాన్‌బజార్, మార్చి 24: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆదివారం బేగంబజార్, టాస్క్ ఫోర్స్ పోలీసులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారి వద్దనుంచి రూ. 25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం బేగంబజార్, సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో ఫీల్కానా జైన్ మందిర్ రోడ్‌లోని విష్ణు ఫైర్ వర్క్స్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ కనిపించారు. పోలీసుల తనిఖీలు చూసిన వారిద్దరు వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నించారు. అనుమానాస్పదంగా కనిపించిన ఆ ద్విచక్ర వాహనాన్ని ఆపిన పోలీసులు తనిఖీ చేయగా.. హవాలా నగదు బయటపడింది. పోలీసుల విచారణలో వారిద్దరి పేర్లు సుర్కంటి కిరణ్‌రెడ్డి(30), కల్లెం జంగారెడ్డి(31) అని తేలింది. నగదుకు సంబంధించిన వివరాలు అడుగగా.. వారి నుంచి సరైన సమాధానం రాలేదని, దీంతో ఆ నగదు సీజ్ చేశామని, ఈ నగదును ఐటీ శాఖకు అప్పగిస్తామని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు.

వాహనాల తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదును మీడియాకు చూపిస్తున్న పోలీసులు

తల్లీ పిల్లలు అదృశ్యం

శంషాబాద్ రూరల్, మార్చి 24: తల్లీ, ఇద్దరు పిల్లలు అదృశ్యమయ్యారు. ఈ ఘటన ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఊటుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రమాదేవి కూతురు కుమ్మరి స్వాతి(28)ని పదేండ్ల కిందట చౌదర్‌గూడ గ్రామానికి చెందిన రమేశ్‌కు ఇచ్చి పెండ్లి చేశారు. వారికి ఇద్దరు పిల్లలు. ఆరాధ్య(7), యశ్విత(5). మూడు నెలల కిందట స్వాతి దంపతుల మధ్య గొడవలు జరిగాయి. దీంతో ఆమె అప్పటి నుంచి తన ఇద్దరి పిల్లలతో కలిసి ఊటుపల్లి గ్రామంలోని పుట్టింటిలో ఉంటున్నది. ఇదిలా ఉండగా.. శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు పిల్లలు, తల్లి భోజనం చేసి నిద్రపోయారు. కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం నిద్రలేచి చూడగా.. తల్లీ, ఇద్దరు పిల్లలు కనిపించలేదు. ఉదయం నుంచి ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అదృశ్యమైన ఇద్దరు పిల్లలు, తల్లి స్వాతి

చెరువులోకి దిగి విద్యార్థి..

కీసర, మార్చి 24: ఈతకు వెళ్లిన విద్యార్థి చెరువులో మునిగి గల్లంతయ్యాడు. ఈ ఘటన కీసర పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య కథనం ప్రకారం.. కీసర మండలం అహ్మద్‌గూడలో నివాసి మంద నరేశ్ (12) నాగారం మున్సిపాలిలీ పరిధి రాంపల్లిలోని శాంతినికేతన్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తోటి స్నేహితులతో కలిసి అహ్మద్‌గూడలోని పెద్ద చెరువు వద్దకు వెళ్లారు. ఆ చెరువులో నీటిని చూసి ఈత కొడుదామన్న ఆశ వారిలో కలిగింది. దీంతో తోటి స్నేహితులతో చెరువు నీటిలోకి ఈతకు వెళ్లిన నరేశ్.. ఒక్కసారిగా గల్లంతయ్యాడు. వెంటనే ఈ ఘటనపై కీసర పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు గజ ఈతగాళ్లను తీసుకొచ్చి.. చెరువులో మృతదేహం కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం కనిపించలేదు. చీకటి కావడంతో సోమవారం మళ్లీ గాలింపు చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు. కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బెల్టుషాపులపై కొరడా

సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలో విచ్చలవిడిగా వెలిసిన బెల్టుషాపులపై ఎస్‌ఓటీ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కమిషనరేట్ పరిధిలోని పలు చోట్ల అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న బెల్టుషాపులపై పెద్ద ఎత్తున దాడులు జరిపి, రూ.3.13లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 12 బెల్టు షాపులను సీజ్ చేసి, పలువురిని అరెస్టు చేశారు. సోమవారం హోళీ పండగ సందర్భంగా మద్యం దుకాణాలు మూసి ఉండటంతో బెల్టు షాపుల ద్వారా పెద్ద ఎత్తున బ్లాక్‌లో మద్యం విక్రయాలు జరిపేందుకు మద్యం మాఫియా పథకం పన్నినట్లు ఎస్‌ఓటీ పోలీసుల విచారణలో తేలింది. గడిచిన నాలుగైదు రోజులుగా కమిషనరేట్ పరిధిలో దాదాపు 50కి పైగా బెల్టు షాపులను ఎస్‌ఓటీ పోలీసులు గుర్తించి, లక్షల రూపాయల విలువజేసే మద్యం సీజ్ చేశారు.

నిన్ను పెళ్లి చేసుకుంటా.. మీ బంధువుకు ఉద్యోగమిప్పిస్తా

సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): మ్యాట్రిమోని ద్వారా పరిచయమైన మహిళలు, యువతులను పెళ్లి పేరుతో మోసగించి, కోట్ల రూపాయల కుచ్చుటోపీ పెడుతూ తప్పించుకు తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. క్రైమ్ డీసీపీ కె.నర్సింహ కథనం ప్రకారం.. విజయవాడకు చెందిన పొట్లూరి శ్రీబాల వంశీకృష్ణ (37) పెళ్లి పేరుతో అమాయక మహిళలు, యువతులను మోసగించి, డబ్బులు సంపాదించాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో షాదీ డాట్‌కామ్ మాట్రిమోని యాప్‌లో రూ.2,500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. రిషికుమార్‌గా పేరు నమోదు చేసుకున్న నిందితుడు.. గ్లెన్‌మార్క్ ఫార్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన వ్యక్తిగత వివరాలను షాదీ డాట్‌కామ్‌లో పొందుపరిచాడు. అనంతరం పలువురు మహిళలు, యువతులకు పెళ్లిసంబంధం కోసం రిక్వెస్ట్ పెట్టుకున్నాడు. నగరంలోని మదీనాగూడకు చెందిన ఒక మహిళ.. నిందితుడి ప్రొఫైల్‌కు స్పందించింది. ఈ క్రమంలో వాట్సాప్ ద్వారా బాధితురాలితో మాటలు కలిపిన నిందితుడు.. వివాహం తరువాత యూఎస్‌కు తీసుకెళ్తానని ఆమెను నమ్మించాడు. యూఎస్ పార్టన్ వీసా ద్వారా అమెరికాకు తీసుకెళ్లాలంటే సిబిల్ స్కోర్ కనీసం 845 ఉండాలని బుకాయించాడు. అందుకోసం తాను పనిచేస్తున్న గ్లెన్‌మార్క్ కంపెనీ ద్వారా లోన్ ఇప్పిస్తానని చెప్పాడు. అది నమ్మిన మహిళ లోన్ తీసేందుకు అంగీకరించింది. అంతటితో ఆగకుండా సదరు మహిళ సమీప బంధువైన మరో యువతికి సైతం ఆస్ట్రేలియాలోని మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని, ఆమెకు కూడా సిబిల్ స్కోర్ ఉండాలంటే లోన్ తీయాల్సి ఉంటుందని నమ్మబలికాడు. యువతిని నమ్మించేందుకు మైక్రో సాఫ్ట్‌వేర్ బోర్డ్ మెంబర్ పేరుతో నిర్మల అనే ఓ మహిళతో ఫోన్ ద్వారా మాట్లాడించాడు. నిందితుడి మాటలు నమ్మిన ఇద్దరు మహిళలు లోన్‌లు తీసేందుకు అంగీకరించారు. దీంతో ఇద్దరు మహిళలతో రూ.2,71,79,044 లోన్ తీయించి, తన బ్యాంకు ఖాతాలోకి మార్చుకున్నాడు. ఆ తరువాత నిందితుడు ముఖం చాటేయడంతో మోసపోయినట్లు తెలుసుకున్న బాధిత మహిళలు.. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అతడి వద్ద నుంచి 6 బ్యాంకుల పాస్‌బుక్‌లు, 10 క్రెడిట్ కార్డులు, 3 సెల్‌ఫోన్‌లు, 4 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా 9 ఠాణాలలో ఇదే తరహా కేసులు నమోదైనట్లు డీసీపీ తెలిపారు.

ముంబై పోలీసులమంటూ..

వెంగళరావునగర్, మార్చి 24: ముంబై పోలీసులమంటూ ఓ మహిళలను బెదిరించిన నేరగాళ్లు.. ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ. 98 వేలు దోచేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ కాలనీలో నివాసముండే షెఫాలి పులుగుర్తి (25)కు ఈ నెల 21వ తేదీన ఫెడెక్స్ కొరియర్ పేరిట ఫోన్ కాల్ వచ్చింది. మీ ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్‌పై ముంబై నుంచి ఇరాన్‌కు ప్యాకేజి బుక్ అయిందని చెప్పారు. ఆ ప్యాకేజీలో ముంబై నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు 50 ఎల్ఎస్‌డి స్ట్రిప్స్, ఇతర అక్రమ వస్తువులు ఉన్నాయని చెప్పారని తెలిపారు. తాను హైదరాబాద్‌లో ఉంటానని, ఆ ప్యాకేజిని తాను పంపలేదని షెఫాలి చెప్పినా వారు వినిపించుకోలేదు. ముంబై పోలీసులకు కాల్ బదిలీ చేస్తున్నట్లు చెప్పి.. కాల్‌ను బదిలీ చేశారు. ముంబై నార్కోటిక్స్ పోలీసులమని పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి విచారించాల్సి ఉన్నదని చెప్పి.. మీ ఫోన్‌లో స్కైప్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వీడియో కాల్‌లో పోలీసు యూనిఫామ్‌లో ఉన్న ఓ వ్యక్తి ఆమె ఆధార్ కార్డ్ చూపించాలని అడిగాడు. మీ ఆధార్ కార్డ్ వివిధ టెర్రరిస్టుల ఖాతాలకు లింక్ చేసి ఉన్నదంటూ భయభ్రాంతులకు గురి చేశారు. పోలీసు యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తులు, పోలీసు స్టేషన్ మాదిరిగానే కనిపించడంతో బాధితురాలు పోలీసులుగానే భావించింది. దాదాపు 3 గంటల పాటు ఆమె వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఆమె ఖాతాలోని లాగిన్ అవ్వాలని సైబర్ మోసగాళ్లు బెదిరించారు. అనంతరం ఆమె ఫోన్‌ను స్క్రీన్ షేరింగ్ తీసుకుని.. ఆమెకు తెలియకుండా రూ.3,40,000 ఇన్‌స్టా పర్సనల్ యాప్ ద్వారా రుణాన్ని తీసుకున్నారు. అనంతరం నిందితులు.. నీ అకౌంట్‌కు రూ.3,40,000 పంపుతున్నామని, ఆ డబ్బును విడతల వారీగా మేము సూచించిన అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పారు. వారు చెప్పినట్లే మొదట విడతగా రూ.98 వేలు బదిలీ చేసింది. ఇంకా డబ్బులు లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించగా.. చెల్లింపు నిలిచిపోయింది. ఆ విషయం మోసగాడికి తెలియజేయగా.. మీ స్నేహితుల నుంచి డబ్బు తీసుకుని పంపాలని ఆమెను బెదిరించారు. అనుమానం వచ్చి ఆమె కాల్ కట్ చేసి.. విచారించగా బాధితురాలికి తెలియకుండానే ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.3,40,000 తీసుకున్నారని, వాటినే వారి పంపుతున్నట్లు గ్రహించి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనంపై వెళ్తూ...

చర్లపల్లి, మార్చి 24 : వాహనం ఢీకొని మాజీ సైనిక ఉద్యోగి మృతి చెందాడు. ఈ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేడిపల్లి పంచవతి కాలనీలో బద్రి శివకోటయ్య (48) కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. బద్రి శివకోటయ్య సైనికుడిగా పనిచేసి పదవీ విరమణ పొందాడు. అనంతరం తిరుమలగిరిలోని సెక్యూరిటీ ఏజెన్సీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, ఆదివారం ఉదయం హెచ్‌బీకాలనీ నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కిందపడిపోయాడు. అతడి తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని పరీక్షించగా అప్పటికే మృతి చెందాడు. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రైల్వేప్లాట్ ఫామ్‌పై ..

కాచిగూడ, మార్చి 24: అనారోగ్యంతో గుర్తు తెలియని ఓ వ్యక్తి రైల్వే స్టేషన్‌లో మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. కొంతకాలంగా దాదాపు 50 ఏండ్ల వయస్సున్న ఓ వ్యక్తి శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం- 2 చివరలో ఉంటున్నాడు. ఇటీవల అతడు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు ఫుల్‌చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ అసద్ కారుపై రూ. 10 వేల చలాన్లు

సోషల్ మీడియాలో వైరల్

సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఉపయోగిస్తున్న కారు (టీఎస్11 ఈఏ 9922) పై రూ.10,485 ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆయన కారు వద్ద ఉన్న ఫొటోలు, చలాన్లు సోషల్ మీడియాలో ఆదివారం వైరల్ అయ్యాయి. 2021 నుంచి ఈ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే, రెండుసార్లు ప్రభుత్వం పెండింగ్ చలాన్లపై రాయితీ అవకాశాన్ని కల్పించిన విషయం తెలిసిందే. ఇదిలాఉండగా.. ఈ కారు యజమాని పేరు మాత్రం మహ్మద్ ఖాజా మొహినుద్దీన్ అని ఉండగా, ఈ చలాన్లు ఎక్కువగా అతివేగానికి సంబంధించినవే ఉన్నాయి.

ఆటో డ్రైవర్ అదృశ్యం

సైదాబాద్, మార్చి 24: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యమయ్యాడు. సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కథనం ప్రకారం.. సైదాబాద్ సింగరేణికాలనీలో నివాసముండే పుల్లయ్య ఆటో డ్రైవర్. గురువారం ఉదయం ఆటోను తీసుకొని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో పుల్లయ్య కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాతరూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★మామిడి, జామ తోటల వెంచర్ అతి తక్కువ ధరలో... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 1 లక్షకే 1 గుంట భూమి. NIMZ ప్రాజెక్టు అతి దగ్గరలో... Cont: 8500664291-ఉష్మశ్రీ. NT-328105

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కన హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146. NT-5745

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గజాలు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

LAND REQUIRED

★వ్యవసాయ భూమి కౌలుకి 5 to 6 సం॥లకి కావలెను. బొమ్మల రామారం చుట్టుప్రక్కల 10 కి.మీ. 7731856840. NT-311874

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

**HMDA & RER